నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 6, డిసెంబర్ 2024 పేజీలు: 04



## సమ్మక్క -సారక్క జిల్లాలో

# వరాలు కురిపిస్తున్న మంత్రి సీతక్క

### ఏటూరు నాగారంలో బస్ డిపో ఏర్పాటులో కీలక పాత్ర

### ఏడాదిలోనే ములుగు జిల్లాకు సమృద్ధిగా నిధులు..



నేటి ఫోకస్ న్యూస్
ప్రతినిధి సైదులు, డిసెంబర్ 5:

**ములుగు జిల్లాలోని ఏటూరునాగారం** మండల కేంద్రాన్ని డివిజన్ కేంద్రంగా మార్చడమే కాక ఏటూరునాగారం నందు బస్ డిపో మంజూరు చేయించింది. ఏటూరు నాగారం ప్రజల చిరకాల కాంక్ష బస్ డిపోను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంలో కీలక పాత్ర పోషించిన మంత్రి సీతక్క. నిజంగా ప్రజా నాయకురాలు అధికారంలోకి వస్తే ములుగు జిల్లాకు ఏంచేస్తారో సీతక్క చేసి చూపిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ములుగు జిల్లాకు ఎన్నో నిధులు, మల్లంపల్లి మండలం, ఏటూరునాగారం డివిజన్, బస్ డిపో చేయడం అంటే మామూలు విషయం కాదు అది మన సీతక్క వల్లనే సాధ్యం. ములుగు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, వెనుకబడిన ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే సీతక్క మిగతా 2లో..



## దేవాలయాలపై రాజకీయాలు

# చేయొద్దు

- తాడ్ బండ్ హనుమాన్ ఆలయంలో యధావిధిగా పూజలు: ఎమ్మెల్యే శ్రీ గణేష్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్/
కంటోన్మెంట్ డిసెంబర్ 05:

**తాడ్ బండ్ దేవాలయంలో ప్రతి** శనివారం జరిగే కార్యక్రమాలు యధావిధిగా జరుగుతాయని ఎండోమెంట్ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ స్పష్టం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీయాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదని కొంతమంది వ్యక్తులు చేస్తున్న ప్రచారాన్ని భక్తులు నమ్మకూడదని ఆయన తెలిపారు. ఆలయంలో గత కొన్ని సంవత్సరాలుగా మిగతా 2లో..

# వేధిస్తున్న క్లాస్ టీచర్

## అనుమానంతో విద్యార్థి సూసైడ్ యత్నం!

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)/
ఆర్.భరత్-డిసెంబర్ 5:

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో క్లాస్ టీచర్ టార్చర్ తట్టుకోలేక విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు గురువారం గురుకుల సెక్రటరీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే..అచ్చంపేట మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఒకే పేరుతో 8వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ఉన్నప్పటికీ తండ్రుల పేరు వేరువేరుగా ఉంది. అందులో ఒక విద్యార్థి వివిధ చెడు అలవాట్లకు అలవాటు పడి, దొంగతనాలు చేసి పోలీస్ కేసుల్లో ఇబ్బందులు పడుతున్న అబ్బాయి కూడా ఉన్నాడు. దీంతో అతని పేరుతో ఉన్న పిల్లవాడు వీడేనని హౌస్ మాస్టర్, క్లాస్ టీచర్ చాలా ఇబ్బందులకు గురి చేశారు. దొంగ అనే నింద ఆరోపణలు మోపి, పిల్లవాడిని మిగతా 2లో..





# వేధిస్తున్న క్లాస్ టీచర్..

(మొదటిపేజీ తరువాయి..)

మానసికంగా ఇబ్బందులకు గురి చేశారు. అందరి ముందు హేళన చేసి మాట్లాడారని విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు ఆరోపించారు.

**అవమానం భరించలేక..**

విద్యార్థి క్లాస్ టీచర్ టార్చర్ తట్టుకోలేక పాఠశాల నుంచి వెళ్ళిపోయి ఆత్మహత్యకు పాల్పడటంతో బంధువులు కాపాడటం జరిగిందని స్థానికులు తెలిపారు. పిల్లవాడు పాఠశాల నుంచి వెళ్ళిపోయి నాలుగైదు రోజులు అయినా..హౌస్ మాస్టర్, క్లాస్ టీచర్ పాఠశాలలో లేడని తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వలేదు. అలాగే పిల్లవాడి తండ్రి ప్రిన్సిపాల్ కు ఎన్ని సార్లు ఫోన్ చేసినా..ప్రిన్సిపాల్ రెస్పాండ్ కాలేదని, అదేవిధంగా ఫోన్ నంబర్ బ్లాక్ లో పెట్టరన్నారు. ప్రిన్సిపాల్ అన్ని విషయాలు తిలిసి కూడా తెలియనట్టుగా నటించటం, అలాగే పిల్లవాడికి సంబంధించిన ప్రొఫైల్ సమాచారం కూడా ఆన్లైన్ లో తండ్రి పేరుకు బదులు వేరే పేరు చేర్చి ఆ విద్యార్థిని కావాలనే ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. విద్యార్థి ప్రతిష్టలకు భంగం కల్గించడం, అవమానించడంతో పాటు..ఈ విషయం బయటకి వెళ్లకుండా విద్యార్థి తల్లికి ఫోన్ చేసి లేనిపోని మాటలు చెప్పి టీసీ ఇచ్చి పంపించామన్నారు. ప్రస్తుతం ఆ విద్యార్థి



ఎక్కడ చదువుకోవాలో తెలిక దిక్కుతోచని స్థితిలో ఇబ్బందులు పడుతున్నాడని తెలిసింది. విద్యార్థి తల్లిదండ్రులు బుధవారం రాష్ట్ర ఎస్సీ గురుకుల సెక్రటరీకి జరిగిన అవమానంపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అందుకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేయాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థిని మనోవేదనకు గురిచేసి ఇబ్బందులు పెట్టినందుకు, ఆన్లైన్ రికార్డు లో పిల్లవాడి సమాచారం తప్పులుగా నమోదు చేసినందుకు, పిల్లవాడి చదువు బలవంతంగా మాన్పించినందుకు వారిపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు ఈశ్వరయ్య, కృష్ణమ్మలు డిమాండ్ చేశారు.

**ప్రిన్సిపాల్ వివరణ**

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అంజయ్యను ఫోకస్ న్యూస్ ఫోన్ ద్వారా వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపణలో వాస్తవం లేదని కొట్టిపారేశారు. ఆ విద్యార్థి ఐదవ తరగతి నుంచి చాలా సందర్భాలలో పాఠశాలను ఎగ్గొట్టి ఇంటి వద్దనే ఉంటున్నాడన్నారు. అందుకు సంబంధించిన అన్ని ఆధారాలు క్లాస్ టీచర్ వద్ద ఉన్నాయని, విద్యార్థిని భయపెట్టిన విషయంలో నిజం లేదని ప్రిన్సిపాల్ వివరించారు.





# మహారాష్ట్ర ఫారెస్ట్ స్టడీ టూర్‌లో ఎమ్మెల్యే, అటవీశాఖ అధికారులు




**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్-డిసెంబర్ 5:**

మహారాష్ట్రల్లో ఉన్నటువంటి దడోబాకందారే టైగర్ రిజర్వు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫారెస్ట్ అటవీ కాటేజెస్ లను అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అటవీశాఖ అధికారులతో కలిసి సందర్శించారు అక్కడ ఉన్న కాటేజెస్ లను పరిశీలించి మహారాష్ట్రలో ఉన్నటువంటి ఫారెస్ట్ శాఖ నిర్వహిస్తున్న కాటేజీలను అదేవిధంగా మహారాష్ట్ర అడవిలో పెంచుతున్న టేకు మొక్కలను పరిశీలించి మహారాష్ట్ర దశలోనే అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి నల్లమల్ల అటవీ అమ్రాబాద్ టైగర్ రిజర్వు డెవలప్మెంట్ చేయాలని ఉద్దేశంతో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అటవీశాఖ అధికారులతో కలిసి మహారాష్ట్ర అడవులను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లమల్ల అడవి ప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారముతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందే విధంగా కాటేజలను ఏర్పాటు చేసి చెట్ల పెంపకానికి కృషి చేస్తామని తెలియజేశారు.

# సమ్మక్క-సారక్క జిల్లాలో వరాలు కురిపిస్తున్న మంత్రి సీతక్క



(మొదటిపేజీ తరువాయి..)

ధ్యేయం.. ప్రతిపక్ష నాయకులు ప్రతిక్షణం కామెంట్లు విసిరిన, రక్కసి మూకలు అసత్య ప్రచారాలు చేసిన చెక్కు చెదరని ఆత్మ విశ్వాసంతో, చిరునవ్వుతో శత్రువుల మాటలను ఆశీర్వాదాలుగా తీసుకుంటూ ములుగు జిల్లాను అభివృద్ధి చేస్తుంది సీతక్క. అధికారానికి పొంగిపోదు, అధికారం లేకపోతే కృంగిపోదు, పోరాటమే నైజంగా, అన్యాయాలను ప్రశ్నించడమే తన అలవాటుగా మార్చుకొని, ప్రజా సమస్యలను తీర్చాలనే ఆశయంతో, ఉక్కు సంకల్పంతో ముందుకు సాగుతున్న ధీర వనిత దనసరి సీతక్క.



# ఫుట్‌పాత్‌లు అక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం

**- పాల్గొన్న ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే, ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్/కంటోన్మెంట్-డిసెంబర్ 05:**

గ్రేటర్ హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా షాపులు ఏర్పాటు చేస్తే ఊరుకోబోమని ట్రాఫిక్ పోలీసులు తెలియజేశారు. హైదరాబాద్ కమిషనర్ సి.వి ఆనంద్ ఆదేశాలతో హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ కమిషనర్ పి.విశ్వ ప్రసాద్, సూచనల మేరకు ట్రాఫిక్ డిసిపి బి.కె.రాహుల్ హెగ్డే, ఆదేశాలతో ఉత్తర మండలం ట్రాఫిక్ 1 ఏసిపి జి.శంకర్ రాజ్ పరివేక్షణలో నేడు బోయిన్‌పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.రవికుమార్, కంటోన్మెంట్ సానిటరీ సూపర్డెంట్ ఏం.దేవేందర్ ఆధ్వర్యంలో బోయినపల్లి సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుంచి బాపూజీ నగర్ వరకు ప్రధాన రహదారులకు ఇరువైపులా వెలసిన అక్రమ కట్టడాలను కంటోన్మెంట్ అధికారులు,ట్రాఫిక్ పోలీసులు జేసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిసిపి బి.కె రాహుల్ హెగ్డే మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి సెంటర్ పాయింట్ మీదుగా బాపూజీ నగర్ కు వెళ్లే రహదారులను ఆక్రమించి వాహనాలకు పాదచారులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరిస్తున్నారనే ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు అక్రమ వ్యాపార సముదాయాలను తొలగించినట్లు ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే తెలిపారు. గత కొన్నాళ్లుగా సెంటర్ పాయింట్ కూడలి వద్ద రహదారికి ఇరువైపులా ప్రధాన రహదారికి ఇరువైపులా అక్రమంగా వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేయడంతో పాటు యదేచ్ఛగా వ్యాపారాలుచేస్తూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆక్రమణలు తొలగిస్తున్నట్లు తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలకు తావు లేకుండా ఘటినంగా వ్యవహరించినట్లు ట్రాఫిక్ డిసిపి బి.కె రాహుల్ హెగ్డే తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి,మారేడుపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, బోయిన్ పల్లి పోలీసులు, కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయాలపై రాజకీయాలు చేయొద్దు

(మొదటిపేజీ తరువాయి..)

జరుగుతున్న సాంప్రదాయాలను ప్రభుత్వం గౌరవిస్తుందని వెల్లడించారు. అనంతరం కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ మాట్లాడుతూ హనుమాన్ దేవాలయంలో శనివారం జరిగే పూజలకు ఎలాంటి ఆటంకం లేకుండా బాధ్యత వహిస్తానని అన్నారు. కొంతమంది రాజకీయ శక్తులు దేవాలయాలను లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేయడం మానుకోవాలని అలాంటి వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. ప్రతి శనివారం రాత్రి తొమ్మిది గంటల నుండి 1:00 వరకు జరిగే భజన సత్సంగ కార్యక్రమాల విషయంలో పుష్పగిరి పీఠాధిపతి అభ్యంతరాలు తెలపగా అభిప్రాయ సేకరణ చేసే క్రమంలోనే ఈ విషయం భక్తుల వరకు చేరడంతో భక్తులు అపోహలకు గురయ్యారని అన్నారు. సిసిపి గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ... భక్తుల మనోభావాలకు అనుగుణంగానే ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆలయంలో జరిగే కైంకర్యాలు యధావిధిగా కొనసాగుతాయని వెల్లడించారు. దేవాలయాల విషయంలో రాజకీయం చేస్తున్న వారిపై సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి

## గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం

### ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

**మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 05**

గురువారం ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్, ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు, 5 కే రన్ , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు జిల్లా ఇన్చార్జి, బండి సుధాకర్ గౌడ్, ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, హాజరై జెండా ఊపి ప్రారంభించి రన్ లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆరోగ్యంగా ఉండాలి అంటే అందరూ వ్యాయామం, వాకింగ్, రన్నింగ్, యోగ, చేయాలని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా



గ్రామీణ క్రీడలకు క్రీడాకారులకు సంస్కృతికి సాంప్రదాయాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఉన్నారనీ చెప్పారు,పట్టణంలోని జూనియర్ కాలేజ్ మైదానంలో పట్టణ పుర ప్రముఖులు, వాకర్స్, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, రన్ లో పాల్గొన్న సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు,ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు 2024 పురస్కరించుకొని ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ క్రీడా కప్ రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు రన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు,బండి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ బాగుండాలి అనే ఉద్దేశంతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం ముఖ్యమంత్రి చేపడుతుందని అన్నారు, గ్రామీణ పట్టణ ప్రాంత యువతి, యువకులు ఉన్నత చదువులతోపాటు క్రీడలపై ఆసక్తి కనబరచాలన్నారు, ఈ 5కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ అచ్చంపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా చందర్ నాయక్

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 5**



అచ్చంపేట మండలంలోని కన్యాతండా గ్రామానికి చెందిన కేతావత్ చందర్ నాయక్ యూత్ కాంగ్రెస్ అచ్చంపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని జిల్లాలోని ప్రతి గడపగడపకు చేరే విధంగా తమ కృషి ఉంటుందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అదే విధంగా కృషి చేస్తానని తెలిపారు.తమ గెలుపు కు అన్ని విధాలుగా సహకరించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి రుణపడి ఉంటాను అని తెలియజేయడం జరిగినది.

# జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి!

### – మాదిగ జేఏసీ పార్లమెంట్ ఇన్చార్జి వంగూరి జయశంకర్

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 5**

తెలంగాణలో జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మాదిగ జేఏసీ నాగర్కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జి వంగూరు జయశంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పడం ఆనందంగా ఉందని అన్నారు ఉద్యోగ నియామకాలు ఎస్సీ వర్గీకరణ తర్వాతనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు జిల్లాల వారీగా వర్గీకరణ అమలు చేయాలని అందుకు మాదిగలు సైనికుల పని



చేయాలని నియోజకవర్గ కమిటీలను వేస్తున్నట్లు జయశంకర్ తెలిపారు ఈ సందర్భంగా స్థానిక జెడ్పి హైస్కూల్లో . బుధవారం. నియామక పత్రాన్ని అందించారు. నాగర్ కర్నూల్ తాలూకా ప్రధాన కార్యదర్శిగా బోడ సురేందర్. తాలూకా కార్యదర్శి వినోద్ లను నియమించారు ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు ముంతటి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హరీష్ రావు, పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టులను ఖండించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

## ఖబర్దార్ రేవంత్ రెడ్డి నిన్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి**

నీ అసమర్ధ పాలనపై ప్రశ్నించే గొంతుకలను అరెస్టు చేసి నీ నియంత పాలన కొనసాగిస్తున్నావు, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన నువ్వు ఆ హామీలను అమలు చేయమని అడిగినందుకు అరెస్టులు చేస్తున్నారని గతంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఆ పాలకులను తిట్టిన నువ్వు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలోనే బాగా అభివృద్ధి జరిగింది అనడానికి సిగ్గు అనిపిస్తే ఉండబోదని ఇప్పటికైనా నీ



మోసపూరిత మాటలు పక్కన పెట్టి ప్రజలకు బాగుపడే పని చేయాలని అన్యాయం గా అరెస్ట్ చేసిన మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారిని, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారిని, మా నాయకులను వెంటనే విడుదల చెయ్యాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## మావినెల్లి గ్రామంలో ప్రపంచం నేల దినోత్సవం

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( నాగలిగిద్ద ) డిసెంబర్ : 5**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నగల్ గిద్ద మండల పరిధిలోని మావినెల్లి గ్రామం లో ప్రపంచం నేల దినోత్సవం సందర్భంగా మావినెల్లి రైతు వేదిక నందు రైతు సోదరులకు అవగాహనం కార్య నిర్వహించడం జరిగింది నేల సంక్షేమ పద్ధతులు మట్టి పరీక్ష వలన వలన కలిగే లాభాలు మరియు వేసవి దున్నే విధ వలన ఏఈఓ సంతోష్ కుమార్ వివరించి జరిగింది

## యువజన కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముడావత్ శ్రీనివాస్ నాయక్

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 5**



అచ్చంపేట మండలంలోని బుడ్డ తాండ గ్రామానికి చెందిన ముడావత్ శ్రీనివాస్ నాయక్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్య దర్శి గా గెలుపొందారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని జిల్లా లోని ప్రతి గడపగడపకు చేరే విధంగా తమ కృషి ఉంటు oదని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అదే విధంగా కృషి చేస్తానని తెలిపారు. తమ గెలుపుకు దిక్సూచి అయిన నాగర్ కర్నూల్ డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డా,, వంశీకృష్ణ కి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.నన్ను ఈ స్థాయికి ప్రోత్సహించిన యూత్ కాంగ్రెస్ నాయకులు చత్రునాయక్ , కొణిదెల రాము,విఘ్నేష్ ,పవన్ వినోద్,జాను, నరసింహా శ్రీకాంత్ మరియు తాలూక నాయకులకు మండల నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గొందిగామలో ప్రజా పాలన

### గొందిగామలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**ఫోకస్ న్యూస్ ప్రజా పాలన నాగలిగిద్ద మండల్ డిసెంబర్ /5/**



నాగలిగిద్ద డిసెంబర్..5 మండల పరిధిలోని గురువారం గొందిగామ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధిపై చర్చించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శాంతయ్య స్వామి నాగపూర్ బసవరాజ్ అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

